# ప్రజల కష్టాలకు కారణం కాంగ్రెస్సే



మంథని : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలు ఇస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

- 40 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క కుటుంబమే బాగుపడింది
- ప్రజల సమస్యలను విస్మరించిన ఎమ్మెల్యే
- మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ

మంథని, నవంబర్ 24: ప్రజల కష్టాలకు కారణం కాంగ్రెస్ పాలకులు చేసిన నిర్వాహకమేనని మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ అన్నారు. మంథని నియోజకవర్గం వెనుకబడి పోవడానికి కారణం ఏళ్లపాటు ఇక్కడ అధికారం చెలాయించిన కాంగ్రెస్ పాలకులదేనని విమర్శించారు. మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా శుక్రవాం పట్టణంలోని 11వ వార్డులో పుట్ట శైలజ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిరువ్యాపారులతో పాటు గడప గడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాని అభ్యర్థించారు. మజీద్‌వాడలో ముస్లింలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మంథని నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకే కుటుంబం అధికారాన్ని అనుభవించించే తప్ప చేసిన అభి వృద్ధి ఏమీలేదనారు. ఆ కుటుంబమే బాగుపడింది తప్ప మంథని నియోజకవర్గ ప్రజలకు చేకూరిన ప్రయోజనం ఏమీలేదన్నారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆ కుటుంబమే బాగుపడుతుంది తప్ప ఇక్కడి ప్రజలకు మేలు జరుగదన్నారు. 2014లో పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని నియోజకవర్గాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. జడ్పీ చైర్మన్‌గా మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దుతున్నారని వివరించారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా సేవలు అందిస్తున్నాని తెలిపారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అందరి బతుకుల బాగుపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, వీకే.రవి, యాకుబ్, గొబ్బూరి వంశీ, ఎంఎస్.రెడ్డి, సామ్రాట్, సల్మాన్, బాబాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట**

రామగిరి, నవంబర్ 24 : తెలంగాణ సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులు కీలకపాత్ర పోషించారని, వారి స్ఫూర్తి మరువలేనిదని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. పలువురు యువకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం సెంటనరీకాలనీలోని కోదండ రామాలయం నుంచి మంథనిలోని గౌతమేశ్వరస్వామి ఆలయం వరకు చేపట్టిన పాదయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడారు. ఉద్యమానికి ఊపిరి పోసిన సింగరేణి కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. కారుణ్య నియామకాలు పునరుద్ధరించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలనే ఆలోచనతో యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

**సేవ చేసేవారికి అవకాశం ఇవ్వండి..**

మంథని రూరల్, నవంబర్ 24: నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసే వారికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ కోరారు. మండలంలోని లక్ష్మీపూర్, గాజులపల్లి, ఆరెంద, మల్లారం, గోపాల్‌పూర్, ధర్మారం, మల్లెపల్లి, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు ఆకుల కిరణ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కెటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్,నాయకులు బర్ల సుధాకర్, వేల్పుల గట్టయ్య, రాజయ్య ఉన్నారు.

**పుట్ట మధుకర్ గెలుపే లక్ష్యం**

ముత్తారం, నవంబర్ 24: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుపే లక్ష్యంగా మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఓడేడ్‌లో పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, సీతంపేటలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, హరిపురంలో జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, సర్వారంలో పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, లక్కారంలో ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, కేశన్‌పల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఖమ్మంపల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి, పారుపల్లిలో ఏఎంసీ డైరెక్టర్,మాజీ సర్పంచ్ ఓడ్నాల రాజు ఇంటింటా తిరుగుతు ఎన్నికల ప్రచారం చేశారు. మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇక్కడ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు రాంపెల్లి గోపాల్ రావు, అల్గం నిర్మల పాపయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, నీరటి రవి, గాజుల శ్రీనివాస్, మాదాసు రమేశ్, అల్లం దినేశ్, నరెడ్ల రమేశ్, బీఆర్ఎస్ నాయకులు రాగుల రవి, మారం శ్రీనివాస్, అల్గం రాజేశం, తాత తిరుపతి, తూండ్ల చందు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుట్ట మధును గెలిపించండి**

కమాన్‌పూర్, నవంబర్ 24: కమాన్‌పూర్, గుండారం, పెంచికల్ పేట్, జూలపల్లి, నాగారం, పేరపల్లి, రొంపికుంట, సిద్దిపల్లె, గొల్లపల్లిలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి మంథని ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం నాయకులు పాల్గొన్నారు.



రామగిరి : పాదయాత్రలో పాల్గొన్న పుట్ట శైలజ



మంథని రూరల్ : లక్ష్మీపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్.



ముత్తారం : పారుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కమాన్‌పూర్ : గుండారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

## బాధిత కుటుంబానికి సాయం

కమాన్‌పూర్, నవంబర్ 24: మండల కేంద్రానికి చెందిన ఎండీ గౌస్ అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆయన కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు శుక్రవారం సాయం అందజేశారు. గౌస్ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న సమయంలో సాయం కోసం హెల్పింగ్ హ్యాండ్స్‌ని సంప్రదించాడు. సేవ్ లైఫ్ అంటూ నిరుపేద కుటుంబానికి సాయం చేసే ప్రయత్నాలు చేస్తున్న క్రమంలోనే గౌస్ మృతి చెందాడు. ఆ కుటుంబానికి తాము అండగా ఉంటామంటూ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులంతా కలిసి జమ చేసిన రూ. 56వేలను శుక్రవారం అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్, మేడగోని విజయ్‌గౌడ్, సయ్యద్ షాకీర్, రెడ్డి చైతన్య, మల్యాల విజయ్, బుర్ర శ్రీనివాస్, మల్యాల రమేశ్, మెడగోని సాయి, ఆరిఫ్ పాల్గొన్నారు.

## ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

రామగిరి, నవంబర్ 24: జేఎన్టీయూహెచ్ కళాశాలలో మంథని అసెంబ్లీ నియోజక వర్గం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ, కౌంటింగ్‌కు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 288 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటికి 25 శాతం అదనంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వీవీ ప్యాట్లు కమిషనింగ్ చేస్తున్నామని వివరించారు. మంథని అసెంబ్లీ పరిధిలో 720 బ్యాలెట్ యూనిట్లు, 360 కంట్రోల్ యూనిట్లు, 403 వీవీ ప్యాట్లు కమిషనింగ్ చేయాలన్నారు. ఈవీఎంల కమిషనింగ్ చేసే సమయంలో ఈవీఎం, వీవీ ప్యాట్ నంబర్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కమిషనింగ్ చేసి సీల్ వేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కౌంటింగ్ కేంద్రంలో ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ నిర్వహణకు ముందస్తుగా డ్రైరన్ కౌంటింగ్ నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలన్నారు. అందులో అవసరమైన మేర వసతులు, వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని సూచించారు. కౌంటింగ్ రూములకు సిబ్బంది, ఏజెంట్లు వచ్చేందుకు వేర్వేరు దారులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైరన్ కౌంటింగ్ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మంథని ఆర్వో వీ హనుమానాయక్, డీటీ ప్రవీణ్ పాల్గొన్నారు.